05ATP08_05ATP08.qxd 08-04-2025 PM 10:57 Page 1



## రైతుల గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

-ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య



రైతులతో సమావేశమైన వ్యవసాయాధికారులు

**యాడికి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

రైతుల గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొత్తగా అందిస్తున్న గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రైతులను విత్తన నాణ్యత, లభ్యత, తీసుకున్న విత్తనాలు, పంట నమోదు చేసుకుంటున్నారా లేదా అన్న విషయాలపై రైతులతో చర్చిం చారు. రాయలచెరువు రైతు సేవాకేంద్రంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. పిఎం కిసాన్ పథకం ఎవరైనా రైతులకు రాకపోతే సంబంధిత రైతులను మండల వ్యవసాయ కార్యాలయానికి పంపాలని, ప్రభుత్వం యాడికి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందున రైతుల ఆధార్, బ్యాంకు ఖాతాలను సిద్ధంగా వుంచుకోవాలని, రాబోవు ఖరీఫ్‌లో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులకు సంబంధించిన వివరాలను ముందుగానే ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## శేషవాహనంపై విహరించిన శ్రీరంగనాథస్వామి

**తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలం ఆలూరులో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి శేషవాహనంపై విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఉదయం ఆలయంలో అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాత్రి శేషవాహనంపై ఆలూరు గ్రామంలోని వీధుల్లో మేళతాళాల నడుమ అంగరంగవైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




చలివేంద్రమును ప్రారంభిస్తున్న తహసిల్దార్

**బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సహకారంతో సొసైటీ ఆవరణం నందు మంగళవారం మండల తాసిల్దార్ పుణ్యవతి చేతులమీదుగా చలివేంద్ర మును ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పుణ్యవతి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కనుక ప్రభుత్వ కార్యాలయాల దగ్గరకు వచ్చు రైతులకు ప్రజలకు దహరి తీర్చడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రమును ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ అధికారి కోఆపరేటివ్ ఆఫీసర్ బుక్కరాయసముద్రం మండలం సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి జీకే బాలగంగాధర్, సొసైటీ సీఈవో ముస్తఫా, ఏ డి సి సి బ్యాంకు సూపర్వైజర్ భరత్ కుమార్, సంఘం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వలిమ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన వలిమ వేడకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.ఆయన వెంట పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు వున్నారు.

## ప్రమాదానికి పొంచి ఉన్న విద్యుత్ తీగలు

**నల్లచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



నూతన గృహానికి తాకుతున్న విద్యుత్ తీగలు

పలుమార్లు విద్యుత్ సిబ్బందికి మొర పెట్టుకున్న పట్టించుకోని వైనం నల్లచెరువు మండల కేంద్రంలోని బురుజు గంగమ్మ తల్లి ప్రక్కన. నూతనగా నిర్మించబోతున్న. ఆ ఇంటి పైన గోడలకు తాకుతూ ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదానికి పొంచి ఉన్నాయని ఎక్కడ ఏ సమయంలో ప్రమాదం జరుగుతుందోనని మంగళవారం స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్ తీగలకు సమస్యలపై ఫిర్యాదు చేసిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదని ప్రమాదకరం జరగకగా ముందే సంబంధిత అధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అనంత రూల్ నుంచి పాపిరెడ్డి పల్లికి తరలి వెళ్లిన వైఎస్ఆర్సిపి నేతలు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, పాపిరెడ్డిపల్లి గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి పిలుపుమేరకు అనంత రూరల్ మండలంలోని పలు గ్రామాలనుంచి ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఆ గ్రామాలలోని వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివెల్లి వైయస్సార్సీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్, టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలి




కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒలు, పాఠశాల యాజమాన్యం

**పెద్దవడుగూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్, టెక్నాలజీపై అవగాహన కలిగి వుండాలని శ్రీసరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ మారుతి, తహశీల్దార్ ఉషారాణి, ఎంఇఒలు రాము, గురుప్రసాద్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీసరస్వతి హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఫెస్ట్ - 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్, ఎంఇఒలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్, టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ఇంటర్ ఆక్టివ్ ప్యానెల్స్ ఏఐ టెక్నాలజీతో కూడుకున్న టెక్నాలజీని వారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్ అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం, పర్యావరణ పరిరక్షణ, మానవత్వం గురించి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో లీడ్ ముజమిల్‌బాష, విశ్వం ఎడ్యుటెక్ రీజనల్ మేనేజర్ శివాంజనేయులు, ఈ.అభయ అకాడమీ ఏరియా రీజినల్ మేనేజర్ హరినాథ్, పివిఆర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ నవీన్, శ్రవణ్, ఈడస్ ప్యానెల్ సిఇఒ లక్ష్మీకాంత్, డిసిబి బ్యాంకు మేనేజర్ ఆదిశేషయ్య, జయరామ, చైర్మన్ కృష్ణవేణి, పిఆర్ఒ కృష్ణ, ప్రిన్సిపాల్ వినయ్, పిఇటి మల్లి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలి




ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ

**తాడిపత్రిటౌన్, మార్చి 8 ప్రభాతవార్త**

ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా లైసెన్సులు కలిగి వుండాలని తాడిపత్రిరూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదన్నారు. అతివేగంగా వాహనాలను నడపరాదన్నారు. అధిక లోడుతో, అతివేగంగా వాహనం నడపడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశం వుంటుందన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రంలోని అగాపే ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యాడికి గ్రామానికి చెందిన రాచమల్లు నాగలింగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీదేవిలు తమ పెళ్లిరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలింగేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ప్రశాంతి, అనిశ్‌రెడ్డి, ప్రియాంక, విజయ్‌కాంత్‌రెడ్డి, మిత్రులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకుని విధ్యుత్ బిల్లును తగ్గించుకోండి

- ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్



ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్ల ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పామిడి, ఏప్రిల్ 08 ప్రభాతవార్త**

గృహాలపై రాయితీతో రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకుని విధ్యుత్ బిల్లును తగ్గించుకోవాలని ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ పేర్కొన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ తేజోష్ణ, తహశీల్దార్ శ్రీధరమూర్తి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి సంబందించిన పోస్టర్ల ఆవిష్కరించారు.

ఈ పథకాన్ని సద్వినియోగం ద్వార గృహ వినియోగదారులకు అతితక్కువ విధ్యుత్ బిల్లు వస్తుందన్నారు. గృహాలపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకుని రూ.78 వేల కేంద్ర ప్రభుత్వ సబ్సీడీతో పాటు ఉచిత విధ్యుత్‌ను కూడా పొందవచ్చని తెలిపారు. ప్రతి 1 కేవి సోలార్ ప్యానల్ 1 రోజులో 4 యూనిట్ల విధ్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని డొమెస్టిక్ యూజెస్ నందు మన పెట్టుబడిని విధ్యుత్ బిల్లును తగ్గించుకోవటం ద్వార కమర్షియల్ యూజెస్‌లో 3 ఏళ్ళలో తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. సోలార్ ప్యానల్‌కు 12 ఏళ్ళ గ్యారెంటీ 30 ఏళ్ళ వారంటీ కలదని టోటల్ సిస్టమ్‌కు 5 ఏళ్ళ వన్‌సైట్ వారంటీ ఉంటుందని తెలియజేస్తూ సోలార్ ప్యానల్ ఏర్పాటు ప్రతిపౌరుడి యొక్క కనీస బాధ్యతగా స్వీకరించి దేశం యొక్క వృద్ధిలో బాగస్వాములు కావాలని ఏఈ మధుసూదన్ కోరారు.

## 11న శ్రీసీతారాముల కళ్యాణం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీసాలగ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 11వతేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియచేశారు. ఇందులో భాగంగా ఉదయం 8 గంటలకు స్వామివారికి ఎదుర్కోళ్లు నిర్వహించనున్నారు. అనంతరం శ్రీసీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు శ్రీరామచంద్రస్వామి వారికి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కావునా పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నల్లమాడ ఏప్రిల్ 08, ప్రభాతవార్త**

స్వయం శక్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. నల్ల మాడ మండల కేంద్రంలో బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయ సహకారంతోతో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం ,రాష్ట్రం పురోగ భివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజులపాటు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మైలే శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు దొన్నికోట కేశవరెడ్డి, రమణ ,సలాం ఖాన్ , మైలే రామచంద్ర, పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి



టిడిపి కండువా వేస్తున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామిరెడ్డిపల్లిలో వైసిపి పార్టీకి చెందిన 15 కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. టిడిపి కార్యకర్త మంకముతక అంజి కుమారుడు కేశఖండన కార్యక్రమానికి విచ్చేశారు. ఇదే సందర్భంలో శ్రీనివాసులు, నరసింహులు, లక్ష్మీదేవి, నాగభూషణ, మహాలక్ష్మి, కవిత, వెంకటరమణమ్మ, బ్రహ్మయ్య, రాములమ్మ, రామచంద్ర, నిడిమామిడి, సురేష్, గంగ, సునీల్‌లకు ఎమ్మెల్యే, మాజీ మంత్రి టిడిపి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుదు పిట్టా ఓబుళరెడ్డి, నాయకులు లక్ష్మినారాయణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్ట శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి




కుట్టమిషన్‌పై బట్టలు కుడుతున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం కల్పించిన ఉచిత కుట్ట శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఇంటిగ్రేటెడ్ హస్టల్‌లో ఏపి బీసి కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత కట్టుశిక్షణా కేంద్రాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలసి ఎమ్మెల్యే సింధూరరెడ్డి ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అనుకుంటే సాధించలేనిది అంటూ ఏదిలేదన్నారు. కిచెన్ టూ స్పేస్ వరకూ మహిళలు పురుషులతో పోటీ పడి అన్ని రంగాల్లో పోటీపడు తున్నారన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన చేసిన ప్రతి సారీ మహిళలకు అధిక ప్రాధన్యం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, తహశీల్దార్ అనంతాచారి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుదు పిట్టా ఓబుళరెడ్డి, జోనల్ ఫైవ్ ఇంచార్జ్ ఎల్‌ఐసి నరసింహులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుదు సామకోటి ఆదినారాయణ, సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, ఎంపీటిసి శ్రీనివాసులు, పీట్ల సుదాకర్, జెరిపిటి అంజినప్ప, నిజాం, బూదిలి ఓబుళరెడ్డి, జౌళి బాబా, లక్ష్మినారాయణరెడ్డి, ఇడగుట్ట ఆంజనే యులు, లక్ష్మినారాయణరెడ్డి, ఆంజిన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, రామానాయుడు, శివారెడ్డి, ఇర్షాద్, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ట్రైనర్ సుభాషిణి, బిజెపి మండల పార్టీ కన్వీనర్ వీరాంజినేయులుతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించచన మాజీ మంత్రి పల్లె



కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**అమడగూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

అమడగూరు మండల కేంద్రంలోని వ్యవసాయ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అమడగూరు మండలం అన్న మండల ప్రజలు అన్న ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మా కుటుంబానికి 1999 సంవత్సరం నుండి ఎనలేని ప్రేమాభిమానాలు చూపుతున్నారన్నారు. ఇందుకు మా కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ మీకు రుణపడి వుంటామన్నారు. ఎంతోమంది మహిళలు తమ తెలివితేటలతో ఇతరులపై ఆధారపడకుండా స్వయం కృషితో తమ కుటుంబాలను పోషించు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌చార్జ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలెనాయక్, ఉమ్మడి జిల్లాల పర్యవేక్షకులు రవినాయక్, రజియాభాను, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎల్‌ఐసి నరసింహులు, మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, తహశీల్దార్ రామనాథరెడ్డి, సీనియర్ నాయకులు కడుపుల కృష్ణారెడ్డి, రాజారెడ్డి, నాగేందర్‌రెడ్డి, ఆర్‌ఎంపి డాక్టర్ రవి, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, నంజప్ప, డీలర్లు భాస్కర్‌రెడ్డి, రాజారెడ్డి, తుమ్మిల్‌రెడ్డి, ప్రసాద్, గాయత్రి, కృష్ణారెడ్డి, రెడ్డప్ప, రమణ, రంగారెడ్డి, అంజి, శంకర్‌నాయుడు, ఉచిత ట్రైనింగ్ కోచ్‌లు తిరుపాల్ భార్య జి.మంజుల, కృష్ణప్ప భార్య జీనగిరి గీత, భజంత్రీ మూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాంజులు, రంగా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాలీకి బయలుదేరిన మండల వైసిపి నాయకులు



రాప్తాడుకు బయలుదేరిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు

**నల్లచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల కేంద్రం నుండి రాప్తాడు పర్యటనకు నల్ల చెరువు మండల వైఎస్ఆర్ సి పి మండల కన్వీనర్ మొండెం రవికుమార్ రెడ్డి, ఆధ్వ ర్యంలో మాజి సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనకు భారీ ఎత్తున బయలుదేరిన మండల వైయస్సార్ సి పి నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మొండెం రవికుమార్ మాట్లాడుతూ.రాష్ట్ర చరిత్రలోనే బ్లాక్ డే గా పర్యటిస్తున్నామని కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి కి వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటిస్తున్న సందర్భంగా ఆయనకు మద్ద తుగా లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు సంతాపం తెలియ జేయడానికి రాష్ట్ర నలుమూలల అన్ని మండలాల నుండి బయలుదేరుతూ ఉన్న సందర్భంగా అదేవిధంగా నల్లచెరువు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న మనీ కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ పరంగా ఎల్లవేళలా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేస్తూ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బుల్ అహమ్మద్ గారి నాయకత్వంలో నల్లచెరువు మండలం తరపున వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎత్తున తరలి వెళ్తున్నామని మండల వైఎస్ఆర్సిపి నాయకులు అందరం కలిసికట్టుగా ఎల్లవేళలా పార్టీకి పని పనిచేస్తూ ఉంటామని తెలియజేశారు

## నైపుణ్యాభివృద్ధికి వోకేషనల్ విద్యా కోర్సులు

**నల్లచెరువు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులు ఇస్తున్న కంపెనీలు

నల్లచెరువు మండల పరిధిలో ని ఏపీ మోడల్ స్కూల్ దేవిరెడ్డిపల్లి లోని వోకేషనల్ విద్యార్థులు ఆటోమోటివ్ మరియు ఐటీ ట్రేడ్ల లో భాగంగా 12 రోజుల ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ లో పాల్గొంటున్నారు. ఈ ఇంటర్న్షిప్ ప్రోగ్రాం కదిరి లోని పలు ఆటోమొబైల్ షోరూమ్స్, మీసేవ సెంటర్‌లలో నిర్వహించబడుతోంది, ఇ కార్యక్రమం లో విద్యార్థులకు వాహనాల సేల్స్ సర్వీసెస్ పని తీరుపై ప్రత్యక్ష అవగాహన, డేటా ఎంట్రీ, ఫోటో షాప్, వంటి వాటిలో నైపుణ్యం పొందినవారిచే శిక్షణ అందించడం జరిగిందని ఈ రోజు షోరూమ్, మీసేవ సెంటర్ లలో నైపు ణ్యం పొందుతున్న విద్యార్థులను జి సి డి ఓ సంపూర్ణ టీచర్ మరియు ఒకేషనల్ కోర్డినేటర్ మధు మనోహర్‌లు సందర్శించారు. విద్యార్థులతో చర్చించి, వారు నేర్చుకుంటున్న నైపుణ్యాలు మరియు షోరూమ్ లో చేసే పనులపై సమగ్ర అవ గాహన పొందారు. ఈ కార్యక్రమం వోకేషనల్ ట్రైనర్స్ సల్మా, జ్యోతి పర్య వేక్షణలో సజావుగా కొనసాగుతోంది. విద్యార్థులు తమ ప్రాక్టికల్ అనుభవాన్ని పంచుకుంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన ఏపీ ఎంఎస్ దేవిరెడ్డిపల్లి ప్రిన్సిపల్ రానా ప్రతాప్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్నషిప్ ప్రోగ్రాంలో 10వ తరగతి ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు .కాగా ప్రిన్సిపాల్ రానా ప్రతాప్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించి, పరిశ్రమలో తక్షణ ఉపాధికి మార్గం వేస్తాయని పేర్కొన్నారు..

## డిప్యూటీ డీఈవో లేక...ఆగిన ఫైల్స్...!

- హెచ్‌ఎంలకు ఇంక్రిమెంట్లు, ఉద్యోగులకు జీతాలు పెండింగ్
- తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**




ఒక అధికారి పదవీ విరమణ పొందినా .బదిలీ అయినా అదే రోజు మరొ కరికి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగించాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికారులదే. కానీ ఒక డివిజన్ స్థాయి అధికారి పదవీ విరమణ పొంది దాదాపు నలభై రోజులు అవుతున్నప్పటికీ నేటికీ ఆ పోస్టును భర్తీ చేయకపోవడం కనీసం మరొకరికి అదనపు బాధ్యతలు కూడా అప్పగించకపోవడం ఆ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.

అనంతపురం జిల్లా విద్యాశాఖ పరిధిలో అనంతపురం, గుత్తి రెండు డిప్యూటీ డీఈవో (డీవైఈవో) కార్యాలయాలున్నాయి. అందులో గుత్తి డీవైఈవో పోస్టు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగానే వుంది. దీంతో పెద్దపప్పూరు ఎంఈవో-1గా పనిచేస్తున్న శ్రీదేవికి డీవైఈవో (ఎఫ్ఏసీ)గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆ అధికారిణి కూడా ఫిబ్రవరిలో పదవీ విరమణ పొందారు. అయితే మరొకరికి డీవైఈవో అదనపు బాధ్యతలు అప్పగించాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికా రులదే. ఆ అధికారిణి పదవీ విరమణ పొందకముందే...తనకు డీవైఈవో అదనపు బాధ్యతలు వద్దని రెండు సార్లు లెటర్లు రాసివ్వడంతో ఇదే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్జేడీ కార్యాలయానికి పంపించారని తెలిసింది. కానీ ఆ డీవైఈవో పోస్టు ఖాళీగా ఉండి నేటికీ దాదాపు నలభై రోజులు అవుతుంది. కానీ ఇంత వరకు మరొకరికి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడం ఆ శాఖ ఉన్నతాధికారుల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. దీంతో మార్చి నెలకు సంబంధించి గుంతకల్లు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం, గుంతకల్లు మండలం ఎన్.నరసాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం, రాయదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, టి.వీరాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎంలకు రావాల్సిన ఇంక్రిమెంట్లు ఫైల్స్ ఆగిపోయాయి. అలాగే డీవైఈవో కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ఎర్రిస్వామి, కాశీనాథ్‌లకు కూడా మార్చి నెల జీతాలు మంజూరు కాలేదు. అలాగే ఆ డివిజన్ పరిధిలోని 16 మండలాల ఎంఈవో-2లకు మార్చి నెలకు సంబంధించి జీతాలు ఆగిపోకూడదనే మంచి ఆలోచనతో వారి వర్క్‌డన్ స్టేట్‌మెంట్లుపై డీఈవోనే సంతకాలు చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించడం జరిగింది. డివిజన్ పరిధిలోని 135 హైస్కూల్స్‌ను డీవైఈవో ప్రతి నెల 20 చొప్పున తనిఖీ చేయాల్సివుంది. గత నలభై రోజులుగా పరీక్షల సమయం అయిన మార్చి నుండి హైస్కూల్స్ పర్య వేక్షణను గాలికి వదిలేశారు. అంతే కాకుండా ఏప్రిల్ నెలలో కూడా ఆరుగురు హెచ్‌ఎంలకు ఇంక్రిమెంట్లు , ఆ ఇద్దరు ఉద్యోగులకు జీతాలు మంజూరు చేయాల్సివుంది. ఈ సమస్యలు ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి గుత్తి డీవైఈవో పోస్టును వెంటనే భర్తీ చేసి హెచ్‌ఎంలకు ఇంక్రిమెంట్లు, ఇద్దరు ఉద్యోగులకు జీతాలు మంజూరు, హైస్కూల్స్‌ను పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ డివిజన్ పరిధిలోని పలువురు హెచ్‌ఎంలు, ఎంఈవో-2లు కోరుతున్నారు. అయితే దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

### ఆర్జేడీ దృష్టికి తీసుకెళ్లాము : డీఈవో ఎం.ప్రసాద్ బాబు

గుత్తి డీవైఈవో పోస్టు మార్చి 1 నుండి ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. ఆ పోస్టును భర్తీ చేయాలని ఆర్జేడీకి ఫైల్ పంపించడం జరిగింది. తాజాగా కూడా ఆర్జేడీని అడగడం జరిగింది. అతి త్వరలోనే ఆ పోస్టును భర్తీ చేసి ఆ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం.

## 16న మండల సర్వసభ్య సమావేశం

**యల్లనూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 16వతేదీ బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

06ATP27_06ATP27.qxd 08-04-2025 PM 10:59 Page 1



## రేపటి నుండి మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**-11న భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల కళ్యాణోత్సవం**

**-12న సాయంత్రం స్వామివారి బ్రహ్మ రథోత్సవం**

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


మల్లేశ్వరస్వామి మూలవిరాట్, ముస్తాబవుతున్న బ్రహ్మరథం

పట్టణంలోని చోళరాజుల కాలంలో నిర్మించినట్లు చెప్పబడే పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్రమాస శుద్ధ త్రయోదశి 10వ తేదీ గురువారం నుండి 14వ తేదీ బహుళ విదియ సోమవారం వరకు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. ఆలయ అర్చకులు కొల్లి బసవరాజుస్వామి, కొల్లి హంపయ్యస్వామి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లో భాగంగా 10న త్రయోదశి గురువారం ఉదయం సుప్రభాతసేవ మొదలు రుద్రాభిషేకం, గంగపూజ, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, ధ్వజారోహణం, అంకురార్పణ, మండపారాధన, మంగళహారతి కార్యక్రమాలు జరుగనున్నాయి. 11న చతుర్దశి శుక్రవారం ఉదయం రుద్రాభిషేకం, మండపపునఃపూజ, గంగపూజ అనంతరం అభిజిత్ లగ్నం 11:45 గంటలకు భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం, మధ్యాన్నం గణారాధన, రాత్రి బసవేశ్వర (నంది) వాహనోత్సవం జరుగనుంది. 12న పౌర్ణమి శనివారం ఉదయం రుద్రాభిషేకం, సాయంత్రం 5.45 గంటలకు మల్లేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం జరుగనుండగా గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్ర మహాస్వామి విశిష్ట అతిథిగా హాజరు కానున్నారు. రాత్రి అక్కమహాదేవి జన్మదిన కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. 13న పాడ్యమి ఆదివారం రాత్రి 7.30 గంటలకు లంకాదహనం, 14న విదియ ఉదయం రుద్రాభిషేకం, ధ్వజా అవరోహణం, సాయంత్రం కంకణ విసర్జన, విజయ వసంతోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

**ఆలయ పూర్వ చరిత్ర :** పట్టణంలోని స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయంలోని లింగం బాల మల్లికార్జునస్వామిగా ప్రజల నుండి పూజలు అందుకుంటోంది. పూర్వం ఉరగాద్రిగా పిలువబడిన ఈ ప్రాంతానికి చెందిన బుద్ధి మాంద్యంగల కొల్లి వంశీయుడైన ఒక బాలుడు దుర్భర దారిద్ర్యంతో ఆదరించేవారులేక సంచరించేవాడని పూర్వీకుల కథనం. శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించడానికి వెళుతున్న యాత్రికుల బృందం తమతోపాటుగా ఈ బాలున్ని శ్రీశైలం తీసుకెళుతుండగా అస్వస్థతకు గురికాగా ఎన్నో కష్టాలుఓర్చి శ్రీశైలం చేర్చి తిరుగు ప్రయాణంలో ఆ బాలున్ని మరిపించి ఆలయ గర్భగుడిలో వదిలి వచ్చేసినట్లు చెబుతారు. దీంతో దుఃఖితుడైన బాలుడు అమాయకంగా స్వామివారిని తమ గ్రామం చేర్చాలని పట్టుబట్టగా మల్లికార్జునస్వామి బాలరూపంలో స్థానిక ఉరగాద్రికి చేర్చినట్లు చెబుతారు. స్వామివారి దర్శన స్పర్శ భాగ్యాలతో జ్ఞానం పొందిన ఆ బాలుడు స్వామివారి తిరుగు ప్రయాణానికి భోజనంతోపాటు తన తల్లిదండ్రులను తీసుకొస్తాననివెళ్లి తమవారితో రాగా అంతదాకా ఊరికి ఉత్తరానున్న చెన్నమల్లప్ప కొండ గుట్టపై కూర్చోనిఉన్న స్వామివారు అందరూ చూస్తుండగానే లింగ రూపం దాల్చినట్లు చెబుతారు. కోరిన వరాలను ఇచ్చే స్వామిగా ప్రజలు భావించడంతో చోళరాజులు దేవాలయాన్ని నిర్మించినట్లు కథనం.

## కోనాపురంలో నిప్పంటుకొని కాలిపోయిన 25 దానిమ్మ చెట్లు

**-పొలం పక్కన గడ్డికు నిప్పంటించడంతో ప్రమాదం**

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


కాలిపోయిన దానిమ్మ చెట్లను చూపుతున్న రైతు నెట్యం రామక్రిష్టప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు

మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో మంగళవారం మధ్యాన్నం నిప్పంటుకొని గ్రామానికి చెందిన నెట్యం రామక్రిష్టప్పకు చెందిన తోటలోని 25 దానిమ్మ చెట్లు కాలిపోయాయి. బాధిత రైతు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...నాలుగు ఎకరాల్లో 1,300 చీని చెట్లు పెంచుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు తోట పక్కన ఎండిన గడ్డికు నిప్పటించడంతో మంటలు తోటకుపాకాయని కొందరుగొర్రెల కాపరులు గమనించి అక్కడేవున్న తనకుతెలుపడంతో అగ్నిమాపకశాఖకు సమాచారం ఇచ్చానని తెలిపారు. వారు ఇక్కడికిచేరుకొని మంటలుఅదుపు చేయడంతో భారీ నష్టం తప్పిందన్నారు. తోటలోని చెట్లను రెండు నెలలుగా కాపుకు ఇడిచామని తృటిలో పెద్దనష్టంతప్పిందని ఘటనపై అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం జరిగిన నష్టానికి పరిహారం అందించాలని కోరారు.

**రైతును పరామర్శించిన వైఎస్సార్‌సీపీ నాయకులు:**

కాగా విషయం తెలియగానే వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామానికి చేరుకొని దానిమ్మ తోటను సందర్శించి బాధిత రైతు నెట్యం రామక్రిష్టప్పను పరామర్శించారు. గడ్డికు ఎవరు నిప్పుపెట్టారన్న విషయమై రైతుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మేకల సిద్దప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు దయ్యాల నాగరాజు, శీనా నాయక్ తదితరులు ఉన్నారు.

## మాజీ సైనిక ఉద్యోగి మృతి - ఘన నివాళులు

గుత్తి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగి అల్లాబకాష్ (80) మంగళవారం మృతి చెందారు. ఆయన 1971లో ఇండియా - పాకిస్తాన్ నడుమ జరిగిన యుద్ధంలో పాల్గొని ఎడమ కాలికి నాలుగు బుల్లెట్లు తగలడంతో స్వచ్ఛందంగా పదవీవిరమణ చేశారు. దేశ రక్షణలో ఆయన చూపిన ప్రతిభ పాటవాలు అభినందనీయమని గుత్తి మాజీ సైనిక ఉద్యోగుల కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, మున్సిపల్ సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా వర్ధంతి, జయంతి వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షన్ల కార్యాలయంలో మంగళవారం పలువురి వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పెన్షనర్ల పితామహులు ధరం స్వరూప్‌నాకర 111వ జయంతి, తెలుగుతల్లి మల్లెపూల దండ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి 48వ వర్ధంతి, వందేమాతరం గీత రచయిత బంకిమ్‌చంద్రచటర్జీ 131వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అబూబకర్, కార్యదర్శి కుల్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, షెక్షావలి, విజయలక్ష్మి, ఈశ్వరమ్మ, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ దేవి రథోత్సవ వేడుకలు

అగళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


వేడుకల్లో పాల్గొన్న జడ్పీటిసి

మండల పరిధిలోని ఉల్లెకెరలో వెలిసిన మారెమ్మ దేవత వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. 3 రోజులపాటు ఈ జాతర వేడుకలను నిర్వహించారు. మారెమ్మదేవి మూల విరాట్‌ను వివిధ ఆభరణాలతో అలంకరించడంతోపాటు ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి ఈ ఆభరణాలతో, వివిధ రకాల పూలతో అలంకరించారు. రాత్రి పొద్దుపోయాక భక్తులు పోటీపడి రథాన్ని లాగారు. ఈ రథోత్సవంలో పాల్గొని రథాన్ని లాగితే అన్ని శుభాలు కలిగితే ఐశ్వర్యం సిద్దిస్తుందని, దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని, మంచి పంటలు పండుతాయని భక్తుల విశ్వాసం. దీంతోపాటు రంగనాథస్వామి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. రంగనాథస్వామి మూల విరాట్‌ను వివిధ రూపాల్లో అలంకరించారు. జాతరలో విశేష సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ మండలి వారు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. అనంతరం ఆలయ మండలి వారు జడ్పీటిసిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఉమేష్, సర్పంచు రామకృష్ణప్ప, ఎంపిటిసి సురేష్, నాయకులు మంజునాథ్, దేవరాజ్, భూతరాజ్, రఘు, రాజన్న, దళపతి తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి పంట రుణాల రెన్యూవల్

**– మేనేజర్ రవిచంద్ర**

అగళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పంట రుణాల రెన్యూవల్ ఈనెల 17వ తేదీ నుంచి మొదలవుతోందని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజర్ రవిచంద్ర తెలిపారు. గ్రామాల వారీగా రైతులు తీసుకున్న రుణాలు తీసుకున్న రుణాల తేదీలను ప్రకటిస్తామన్నారు. బ్యాంకు దగ్గర కూడా ఏఏ తేదీల్లో రెన్యూవల్ ఉంటుందో నోటీసు బోర్డులో తెలియజేస్తామన్నారు. రెన్యూవల్ చేసుకునే రైతు కొత్తగా 1బి, ఆధార్, బ్యాంకు పాస్‌బుక్ జెరాక్స్ తీసుకురావాలన్నారు. గ్యారెంటర్ బ్యాంక్ పాసుపుస్తకం, ఆధార్ నకలు తీసుకుని రావాలన్నారు. దీనిని గమనించి రైతులు రెన్యూవల్ చేయించుకోవాలని మేనేజర్ తెలిపారు. రెన్యూవల్ చేస్తేనే పావలా వడి, సున్నా వడ్డీ లాంటివి వర్తిస్తాయని మేనేజర్ తెలిపారు.

## పకడ్బందీగా సాగునీటి పథకాల గణన చేపట్టండి

బత్తలపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


వీఆర్వోలతో సమావేశమైన తహసిల్దార్

మండలంలో సాగునీటి పథకాల గణనను పకడ్బందీగా చేపట్టాలని తహసిల్దార్ స్వర్ణలత వీఆర్వోలకు సూచించారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గణాంక అధికారులు, వీఆర్వోల తో ఏడవ చిన్న తరహా సాగునీటి పథకాల గణనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో బావులు, చెరువులు, కుంటలు, బోర్లు, చెక్ డ్యాములు ఏవి వదలకుండా గణన చేపట్టి యాప్ లో పొందుపరచాలన్నారు. ప్రతి వీఆర్వో తమ గ్రామ పరిధిలోనే సాగునీటి పథకాలను జియో కోఆర్డినేషన్ ద్వారా సకాలంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రెవెన్యూ డివిజన్ కార్యాలయ ఉప గణాంక అధికారి గోపాల్, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహ శర్మ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనకు తరలి వెళ్లిన అమరాపురం వైకాపా నాయకులు

అమరాపురం ఏప్రిల్ 8 ప్రభాతవార్త


బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దృశ్యం

అమరాపురం మండలం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాప్తాడు నియోజకవర్గం, పాపిరెడ్డి పల్లె పర్యటనకు విచ్చేసిన సందర్భంగా వైఎస్ఆర్పిపి మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్, అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న ,వైకాపా సీనియర్ నాయకులు జె.కె. నరసింహమూర్తి, ఉదుగూరు ఆటో తిప్పయ్య, హైమావతి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్ ,ఎ. నారాయణప్ప, గౌడనకుంట మాజీ డీలర్ రామచంద్రప్ప, వీరాపురం సురేష్ తదితరులు అమరాపురం, హేమావతి గ్రామాల నుండి స్థానిక నాయకులు కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా అమరాపురం మండలం వైకాపా నాయకులు పాపిరెడ్డి పల్లి లోని లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఫాదర్ ఫెర్రర్ జయంతికి ఏర్పాట్లు

బత్తలపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్

పేద ప్రజల హృదయాల్లో దేవుడుగా నిలిచిన ఆర్డీటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు రీజనల్ డైరెక్టర్ ప్రమీల తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫాదర్ ఫెర్రర్ ఘాట్ ను అందంగా ముస్తాబు చేస్తున్నారు. జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించేందుకు సిద్ధం అయ్యారు. ఇండియా ఫర్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన హుండీలను లెక్కించి కొత్త హుండీలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకుగాను బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లో దాదాపు 4వేలు పైచిలుకు హుండీలను లెక్కించనున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్, పోగ్రాం డైరెక్టర్ మాంచా ఫెర్రర్లు ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఆనంతరం సందేశాలు వినిపిస్తారు. వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## నాటు సారా తయారీకి బెల్లం పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు

కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త


బెల్లము వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించిన ఎక్చేంజ్ అధికారులు

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రొహిభూషణ్ ఎక్చేంజ్ స్టేషన్లో మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులమేరకు రాష్ట్రంలో మరియు జిల్లాలలో నాటుసారా రహితంగా ఆంధ్రప్రదేశ్ చేయడానికి నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, అనంతపురం మంగళవారంరోజున ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లో భాగంగా కళ్యాణదుర్గం స్టేషన్ సందర్శించి కళ్యాణదుర్గం ఇన్స్పెక్టర్ కి నవోదయం 2.0 ను అమలు చేయడానికి, నిరంతరం నాటుసారాయి తయారిదారులపై, రవాణా దారులపై మరియు అమ్మకాందారులపై దాడులపై నిర్వహించి కేసులు నమోదుచేసి, పాతకేసులలోవున్న ముద్దాయిలను తహసీల్దార్‌ఎదుట హాజరు పరచి బైండొవర్‌చేయవలేనని సూచించినారు మరియు కళ్యాణదుర్గం బెల్లము వ్యాపారస్తులను స్టేషన్ నందు సమావేశపరచి నాటు సారతయారీదారులకు బెల్లం ఇచ్చినచో కేసులు నమోదు చేస్తామని తెలిపినారు.

## అర్హులందరికీ బీసీ కార్పొరేషన్ రుణాలు అందించాలి.

**ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి**

**బ్యాంకర్లకు సూచించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.**


బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో మంత్రి సత్య కుమార్

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 08 ప్రభాతవార్త

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు శిలీనిబిశి, పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్లు, బీసీ కార్పొరేషన్ లోన్లు తదితర సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఐసి జనరల్ మేనేజర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, అన్ని సామాజిక వర్గాల వ్యక్తులకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో బ్యాంకులు మరింత చురుకైన పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బ్యాంకులు వేగంగా లోన్ ప్రాసెసింగ్ చేయాలి, అవసరమైన మార్గదర్శకాలను లబ్ధిదారులకు అందించాలనీ, స్వయం ఉపాధికి తోడ్పడే పథకాలను మరింత ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. డిఐసి, బ్యాంకులు మరియు ఇతర శాఖల సమన్వయంతో పథకాలఅమలులో వేగం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్, మరియు ధర్మవరం నియోజకవర్గం లోని అన్ని బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు

## పుట్టపర్తిలో క్షయ వ్యాధి నిర్ధారణకు సివైటీబీ పరీక్షలు

**సన్నిహితులకు ముందస్తు జాగ్రత్త చర్యలు**

సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 8 ప్రభాతవార్త:


క్షయపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం కింద ప్రత్యేకంగా సి వై టీ బీ స్కిన్ పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి బాధితుల సన్నిహితులతో పాటు ఇతరులకూ ఈ పరీక్షలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి క్షయ వ్యాధి నివారణ వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, వైద్యాధికారులు డాక్టర్ జోత్స్న, డాక్టర్ మునిచంద్రిక ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు వారాల కంటే ఎక్కువగా దగ్గు ఉండడం, బరువు తగ్గడం, రాత్రిళ్ళు జ్వరముతో బాధపడడం వంటి లక్షణాలు కనిపించినవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.నిర్ధారణ అయినవారికి తగిన మందులు అందజేయడం ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, పి హెచ్ ఎన్ లలిత కుమారి, స్టాఫ్ నర్స్ పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ సునీత, డిటిసి సూపర్వైజర్ అబీద్ బాషా, టిబిహెచ్‌వి రాజేశ్వరి, ఏఎన్ఎం పరిమళా తదితరులు పాల్గొన్నారు.

## నాసన్ పరిశ్రమ లోనే కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు

**తాత్కాలిక భవనం మరియు స్థలాన్ని పరిశీలించిన ఏపీ అసిస్టెంట్ కమిషనర్ జికెపి కృష్ణవేణి.**

గోరంట్ల ఏప్రిల్ 8 ప్రభాతవార్త




మండలంలోని పాలసంద్రం వద్ద జాతీయ రహదారి లోని కేంద్ర ప్రభుత్వ పరిశ్రమ నాసన్ ఆవరణలోనే కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కాబోతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జాన్ రెడ్డెప్ప తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పాల సముద్రం వద్ద నిర్మాణ దశలోని నాసన్ పరిశ్రమ ఉద్యోగుల పిల్లల సౌకర్యార్థం నాసన్ పరిశ్రమలోని తాత్కాలిక భవనంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు మరియు శాశ్వత భవన నిర్మాణం కోసం ఆ పరిశ్రమ కేటాయించిన పది ఎకరాల భూమిని మంగళవారం అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ జికెపి కృష్ణవేణి, రాప్తాడు కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ మార్కండేయులు, లైనింగ్ ఆఫీసర్ జాన్ రెడ్డప్ప లు తాత్కాలిక భవనాన్ని మరియు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాట్ల తోపాటు స్థలంవిషయంపై అసిస్టెంట్ కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈఏడాది 2025 26మేనెలలో తాత్కాలిక అడ్మిషన్లు ప్రారంభించబోతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జాన్ రెడ్డెప్ప తెలిపారు.

## వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య

**- ఆస్పత్రికి చేర్చిన భర్త- అతనిపై దాడి చేసిన మృతురాలి బంధువులు**

గోరంట్ల, ఏప్రిల్ 08 ప్రభాతవార్త


మృతురాలు ఫైల్ ఫోటో

మండలంలోని పుట్ట గుండ్ల పల్లి గ్రామానికి చెందిన సరస్వతి (30) అను మహిళ తన ఇంటి లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది, సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు చెన్నేకొత్తపల్లి గ్రామానికి చెందిన సరస్వతిని గత 15 సంవత్సరాల క్రితం పుట్టగుండ్ల పల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ్ తో వివాహమైంది, అయితే భార్య పై భర్త అనుమానంతో తరచూ గొడవ పడుతున్నట్లు ఆమెవేధింపులు తట్టుకోలేక పుట్టింటి కి వెళ్లింది,అయితే మళ్ళీ 2 రోజుల క్రితం పుట్టగుండ్ల పల్లి కి వచ్చి తను కాపురమున్న ఇంటిలోనే ఆత్మహత్యకు పాల్పడటంతో వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే మృతురాలని హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువచ్చిన భర్తపై మృతురాలు బంధువులు ఆసుపత్రిలోనే దాడి చేసి కొట్టినట్లు సమాచారం.మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,మృతురాలికి 3 పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

## అత్యంత వైభవంగా చౌడేశ్వరీ దేవి జాతర మహోత్సవం

రాయదుర్గం, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:



రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం, పల్లేపల్లి గ్రామాల మధ్యలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారి నూతన విగ్రానికి తెల్లవారుజాము నుండే ప్రత్యేక పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి, తీర్థప్రసాదాలు గావించారు. 9సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర మహోత్సవానికి అనేక మంది భక్తులఉ పాల్గొని అమ్మవారికి వేపచీరలు, జంతు భలులు తదితర పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆంధ్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో సందడి సందడి నెలకొంది.

## శ్రీరామిరెడ్డి కార్మికులు బిక్షాటన...

**జీతాలు ఇవ్వమంటే బెదిరింపులకు పాల్పడటం సరికాదు.. సిఐటియూ**

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:


పట్టణంలో బిక్షాటన చేస్తున్న కార్మికులు, నాయకులు.

పట్టణంలోని సిఐటియుయూ ఆధ్వర్యంలో శ్రీరామిరెడ్డి కార్మికులు మూడవరోజు సమ్మె సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి టి సర్కిల్ వరకు బిక్షాటన చేస్తూ వారి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్‌లు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తుంటే గత్యంతరం లేక సమ్మె చేయాల్సిన అవసరం ఏర్పడిందని, కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు, పిఎఫ్ చెల్లించాలని అనేకసార్లు కాంట్రాక్టర్ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన ఎవరూ స్పందించకపోవడంతో సమ్మెలోకి కార్మికులు వెళ్లారన్నారు. వారి సమస్యలను పరిష్కరించండి అంటే కాంట్రాక్టర్ కార్మికులను తొలగిస్తా అంటూ నిన్నటి రోజున ఇతరులను రప్పించుకొని మోటర్స్ఆన్ చేయడం కార్మికులను బెదిరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల అధ్యక్షుడు రంగనాథ్, శ్రీరామిరెడ్డి యూనియన్ జిల్లా ట్రెజరర్ వన్నూరుస్వామి, నాయకుల నరేష్, నాగరాజు, తిప్పేస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శేష వాహనంపై జంబుకేశ్వరుడు.

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:



రాయదుర్గం పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జంబుకేశ్వరుడు పార్వతిసమేతంగా శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారి ఆలయంలో జంబుకేశ్వరునికి గంగపూజ, పంచామృతాబిషేకం, కుంకుమార్చన, పుష్పఅలంకరణ, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం ప్రత్యేకంగా అలంకరించిన పుష్పాలతో శేష వాహనంపై ఆలయం నుండి వెంకటేశ్వరస్వామి రోడ్డు మీదుగా కోట ముఖద్వారం తేరుబజార్ నుండి వినాయకసర్కిల్ వరకు ఊరేగించారు. అనంతరం స్వామివారిని దర్శంచుకునేందుకు భక్తులు క్యూ కట్టారు.

## ధరల పెంపు ఖండిస్తూ బళ్లారిలో బీజేపీ ప్రతిఘటన

**బళ్లారి, ఏప్రిల్08, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపును ఖండిస్తూ బళ్లారిలో పాల మెగా డైరీని తరలించడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీ, ఎస్టీరిజర్వ్ నిధులను దుర్వినియోగం చేయడాన్ని నిరసిస్తూ విధానసభలో బీజేపీకి చెందిన 18 మంది ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీజేపీకి చెందిన వందలాది మంది కార్యకర్తలు నగరంలోని కేఎంఎఫ్ డైరీ వద్ద ప్రతిఘటన చేపట్టారు. విధాన పరిషత్ సభ్యుడు వై.ఎం.సతీష్, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, బీజేపీ జిల్లాధ్యక్షుడు అనిల్‌నాయుడుల నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలు, విద్యుత్, బస్సు ప్రయాణ చార్జీలతోపాటు రిజిస్ట్రేషన్ స్టాంప్ ఫీజుల పెంపు, మద్యం ధరల పెంపు, నిత్యావసర సరుకుల ధరలను పెంచి జనసామాన్యుల నడ్డి విరిచారని ప్రతిఘటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, గాలి సోమశేఖర్‌రెడ్డిలు ఆరోపించారు. ముస్లీం విద్యార్థులకు విదేశాలకు వెళ్లి విద్యాభ్యాసం చేసేందుకు రూ.20 లక్షలకు బదులు రూ.30 లక్షలు పెంచుతుండడం అన్యాయమని తెలిపిన వారు, బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ చేసిన ఎస్‌సిఎస్‌పీ, టీఎస్‌పీ నిధులను ఇతర పనులకు, గ్యారంటీ యోజనలకు వినియోగిస్తున్నారని, ఇది అత్యంత ఖండనీయమని, సుమారు రూ.39 వేల కోట్లు నిధులను దళితవర్గాల నిధులు గ్యారంటీ యోజనలకు ఈ ప్రభుత్వం మళ్లించిందని, ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గేంతవరకు తమ పోరాటం నిరంతరంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రతిఘటనలో బళ్లారి మహానగరపాలికె బీజేపీకి చెందిన సభ్యులు ఎం.గోవిం దరాజులు, శ్రీనివాస్‌మోత్కర్, హనుమంతగుడిగంటి, కె.హనుమంతప్ప, డా.కె.ఎస్.అశోక్‌కుమార్, డా.మహిపాల్, ఎస్.గురులింగన్నగౌడ, మల్లికార్జున, బుడా మాజీ అధ్యక్షుడు మారుతిప్రసాద్, ఏపీఎంసీ మాజీ అధ్యక్షులు ఉమేష్, కేఎంఎఫ్ మాజీ అధ్యక్షులు హెచ్.హనుమంతప్ప, వీరశేఖర్‌రెడ్డి, ఓబులే ఎస్.మల్లన్నగౌడ, ఐనాథ్‌రెడ్డి, కె.ఆర్.మల్లేష్ తదితర వందలాదిమంది పదాధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బళ్లారిలోనే మెగా డైరీ ఏర్పాటు చేయాలని ప్రతిఘటన

**బళ్లారి, ఏప్రిల్08, ప్రభాతవార్త;** బళ్లారిలోనే పాల మెగా డైరీని స్థాపించాలంటూ నగరంలోని వందలాది మంది రైతు సంఘాల కార్యకర్తలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయుక్తంగా సోమవారంనాడు ప్రతిఘటన చేపట్టారు. పాల ఉత్పాదక రైతుల పోరాట సమితి నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలో బళ్లారికి మంజూరైన పాల మెగా డైరీని బళ్లారిలోనే నెలకొల్పాల ని డిమాండ్ చేశారు. ప్రతిఘటనకు నేతృత్వం వహించిన రైతుల పోరాట సమితి సంచాలకుడు సిరిగేరి పన్నారాజ్, నాయకులు వి.ఎస్.శివశంకర్, కె.మాధవరెడ్డి, టి.జి.విఠల్, గాదెప్ప, సీపీఐ(ఎం) నాయకుడు జె.సత్య బాబు, కె.హనుమంతప్పల నేతృత్వంలో వందలాది మంది రైతులు స్థానిక గాంధీభవన్ నుంచి ర్యాలీ ప్రదర్శన ప్రారంభించి రాయల్ సర్కిల్, స్టేషన్ రోడ్డు, జిల్లాధికారి కార్యాలయానికి చేరుకుని ధర్నా జరిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యాకు రాసిన వినతిపత్రాన్ని ఏడీసీమహమ్మద్‌జుబేరాకు అందజేశారు. బళ్లారి నగరశివారులో కొళగల్లు వద్ద సర్వేనంబర్ 139/బీలో 15 ఎకరాల ప్రభుత్వ భూమిని బళ్లారి మెగా డైరీ నిర్మాణం కొరకు బళ్లారి జిల్లాధికారి మంజూరు చేస్తూ ఈ భూమికిరూ.2,92,01,070లను ప్రభుత్వానికి జమచేసేలా 29-06-2024న కేఎంఎఫ్ పాలకమండలికి లేఖ ద్వారా సూచించినట్లు తెలిపారు. ఇప్పటికే కేఎంఈఆర్‌సీ నిధుల కింద రూ.110 కోట్లు కేఎంఎఫ్‌కు మంజూరయ్యిందని, ఇందులో రూ.82కోట్లు నిధులువిడుదలచేసినట్లు, సదరువిషయానికి సంబంధించి సమాఖ్య పాలకమండలి ఇప్పటివరకు జిల్లాధికారి సూచించిన మొత్తాన్ని చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, ప్రస్తుతం కార్యం నిర్వహిస్తున్న కేఎంఎఫ్ బిల్డింగ్ అత్యంత శిథిలావస్థకు చేరుకుందని, మంజూరైన మెగా డైరీ నిర్మాణం వెంటనే కార్య రూపానికి తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని, ఇప్పటికే బళ్లారి జిల్లాకు అభివృద్ధి విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రదర్శనకారులు ఆరోపించారు. కావున వెంటనే బళ్లారిలోనే మెగా డైరీ స్థాపన జరిగేలా చూడాలని, ప్రస్తుతం కేఎంఎఫ్‌లో పాలకమండలి అధికారవ్యవధి ముగిసిందని, తక్షణమేపాలనాధికారిని నియమించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో తాముఉగ్రపోరాటం చేపడతామని హెచ్చరించారు.

09ATP27_09ATP27.qxd 08-04-2025 PM 11:01 Page 1



# ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బి.నందు

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు

విద్యా సంవత్సరం ముగియకుండానే ఉరవకొండలోని కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు జరుగుతున్నాయని విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆయా పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బి.నందు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిబంధనలను పకడ్బందీగా అమలు చేసి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు కళ్లెం వేయకుంటే ప్రభుత్వ విద్యకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఇప్పటికే ఆయా విద్యా సంస్థలు ఫీజుల కోసం విద్యార్థులను వేధింపులకు గురి చేస్తుండటంతో అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కొన్ని పాఠశాలలకు ప్రభుత్వ అనమతులు, నిబంధనల మేరకు మౌళిక వసతులు లేకున్నా, అర్హతలేని వారితో విద్యా బోధన జరుగుతున్నా మండల విద్యాశాఖ పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్, డీఈవో ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమ అడ్మిషన్ల కట్టడికు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తరుణ్, నాయకులు భాస్కర్, ఎర్రిస్వామి, ప్రసాద్, కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో ఆశా డే కార్యక్రమం

### -అవగాహన కల్పించిన డాక్టర్ పావని, డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


రాకెట్లలో పీహెచ్‌సీలో జరిగిన ఆశా డే కార్యక్రమం దృశ్యం

మండల పరిధి లోని రాకెట్ల పీహెచ్‌సీ మంగళవారం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి మానసిక వైద్యానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఆటిజం ఇంటలెక్చల్ డిసెబిలిటి ఈటింగ్ డిసార్డర్స్, డిప్రెషన్ తదితర అంశాలపై కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, సోషల్ వర్కర్ వరలక్ష్మి, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత పాల్గొన్నారు.

## త్వరలో గొర్రెలు, మేకల్లో సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

### -సమీక్షా సమావేశంలో పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

త్వరలో గొర్రెలు, మేకల్లో సామూహిక నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభమవుతుందని అందుకు సంబంధించిన షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ సూచించారు. పట్టణంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో మంగళవారం క్షేత్ర సిబ్బందితో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ డాక్టర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పశువులు, జీవాలకు నీటి కొరత లేకుండా నీటి తొట్టెల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మేత కొరత లేకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని నీటి సౌకర్యం కలిగినటువంటి రైతులకు ఉపాధిహామీ కింద బహువార్షిక పశుగ్రాసం పెంపకం గురించి అవగాహన కల్పించాలన్నారు. పశువుల షెడ్లను నిర్మించుకోవడానికి ఆసక్తివున్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. లింగ నిర్ధారిత వీర్యము ఏప్రిల్ 1వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో సరఫరా చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో ఏడీలు, పశు వైద్య సహాయక సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## వక్ఫ్ చట్ట సవరణను నిరశిస్తూ ఆర్ఎంఎం ఆధ్వర్యంలో ముస్లింల నిరసన

### -సవరించిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


ఆర్ఎంఎం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న ముస్లింలు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన వక్ఫ్ చట్ట సవరణను వెంటనే రద్దు చేయాలని ముస్లింలు డిమాండ్ చేశారు. చట్ట సవరణ సరైంది కాదంటూ పట్టణంలోనిఅరబిక్ స్కూల్ మసీదు ముందు మంగళవారం రాయలసీమ ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ (ఆర్ఎంఎం) ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదిర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ చట్టసవరణబిల్లు పార్లమెంటు ఉభమ సభల్లో ఆమోదంపొందడంతో ముస్లింసమాజంలో ఆందోళన పెరుగుతోందన్నారు. వక్ఫ్ చట్ట సవరణవల్ల ముస్లిం సమాజానికి నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఎం అధ్యక్షులు అన్సర్ రహంతుల్లా, సభ్యులు ఎం.ఎ.కె.జిలాన్, ఇర్ఫాన్, కె.జిలాన్, వి.రఫీక్, ముస్లిం మత పెద్దలు, ముతవల్లీలు తదితరులు పాల్గొన్నారు.

## సీయం, ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీయం చిత్రపటాలకు క్షీరాభిషేకం

### -మాల కమ్యూనిటీ హాల్‌కు రూ.25 లక్షలు మంజూరుపై హర్షం

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


సీయం చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని మాలవీధిలోగల కొల్లాపురమ్మ దేవాలయం ఆవరణంలో మంగళవారం రాత్రి జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాలలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఉరవకొండలో మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 25 లక్షల రూపాయలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకంతోపాటు కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం నాయకులతోపాటు మాల కులస్తులు పాల్గొన్నారు.

## బూదగవిలో ఆసక్తికరంగా ఎద్దులు రాతి దూలం లాగుడు పోటీలు

### -మొదటి బహుమతి సాధించిన లింగదహల్లి ఎర్రిస్వామి ఎద్దులు


రాతి దూలం పోటీలు జరుగుతున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో శ్రీరామనవమి పర్వదిన వేడుకల సందర్భంగా అభయాంజినేయస్వామి ఆశీస్సులతో మంగళవారం జరిగిన ఎద్దులు రాతి దూలం లాగుడు పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగాయి. స్థానిక పాఠశాల మైదానంలో జరిగిన పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 జతల ఎద్దులు పోటీ పడ్డాయి. బొమ్మనహాల్ మండలం లింగదహల్లి గ్రామానికి చెందిన ఎర్రిస్వామి ఎద్దులు నిర్ణీత 15 నిమిషాల వ్యవధిలో 5,221 అడుగులు రాతి దూలాన్ని లాగి మొదటి స్థానంలో నిలువగా బాలదండి అర్జున్, నారాయణస్వామి, భీమన్న, తిమ్మప్ప 20,000 రూపాయలు బహుమతిని అందించారని నిర్వాహకులు తెలిపారు. విడపనకల్లు మండలం పొలికికు చెందిన పూజారి బండయ్య ఎద్దులు నిర్ణీత వ్యవధిలో 4,800 అడుగులు దూలాన్ని లాగి ద్వితీయ స్థానంలో నిలువగా నిర్వాహక కమిటీ తరపున 10,000 రూపాయలు, బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్‌కు చెందిన బసన్న ఎద్దులు నిర్ణీత వ్యవధిలో 4,200 అడుగులు దూలాన్ని లాగి తృతీయ స్థానంలో నిలువగా బుడ్డప్పగారి నాగరాజు, అశోక్ 5,000 రూపాయలు బహుమతిని అందించారన్నారు. ఈ పోటీల్లో మాజీ సర్పంచ్ చిరంజీవి, ధనుంజయ, వీరేష్, విరుపనగౌడ్, బసవరాజు, కమిటీ సభ్యులు గాదిలింగ, అఖిలఖ, లాలుస్వామి, చక్రి, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## క్రైస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### -అధ్యక్షులుగా ఎం.ఆనంద్, కార్యదర్శిగా జాషువా

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


క్రైస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన బాధ్యులను సన్మానించిన దృశ్యం

క్రైస్ట్ క్రిస్టియన్ వెలేఫ్ర్ అసోసియేషన్ ఉరవకొండ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక గుడ్ షెఫెర్డ్ చర్చిలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.ఆనంద్, ఉపాధ్యక్షులుగా ప్రమీల జోసఫ్, ఎస్.బెన్సన్, కార్యదర్శిగా జాషువా, కోశాధికారిగా బి.సురేష్, గౌరవాధ్యక్షులుగా ఆరోగ్యనాధ్, ఉప కార్యదర్శిగా విక్రమ్‌ను ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్‌గా కుమారి, సీసీడబ్ల్యూఏ క్రిస్టియన్ ప్రతినిధులుగా భాస్కర్, లేపాక్షిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ బాధ్యులను పూలమాలలతో సన్మానించారు.

## ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసిన ఇద్దరు దాతలు

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


రక్తదానం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని జానకిరామయ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ అనే రోగికు అత్యవసరంగా 3 యూనిట్ల రక్తం అవసరంకాగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ముఖ్య సభ్యుడైన వజ్రకూరు చెందిన షాకీర్‌బాషా, ఉరవకొండకు చెందిన సోమశేఖర్ ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ తెలిపారు. ఈ సందర్భంగా రోగి కుటుంబ సభ్యులు ఆర్గనైజేషన్‌తోపాటు రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారన్నారు.

## కమ్యూనిటీ హాల్‌కు నిర్మాణానికి రూ.50 మంజూరుపట్ల కురుబల సంబరాలు

### -ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం అనంతరం కేక్ కట్ చేస్తున్న కురుబలు

ఉరవకొండలోని కురుబ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అభివృద్ధికి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంపై కురుబలు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం కురుబలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కురుబ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కురుబలకు ఇచ్చిన హామీను మంత్రి పయ్యావుల కేశవ్ నిలబెట్టుకొని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేశారని ఆయనకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, కురుబ నాయకులు జియో శ్రీనివాసులు, చేజాల ప్రభాకర్, కారంపొడి లింగన్న, చాబాల ఈశ్వరయ్య, ఆకుకూర నాగరాజు, గూలప్ప, లక్ష్మీనారాయణ, పులీంద్ర, కమాటం శ్రీనివాసులు, కె.క్రిష్టప్ప, లింగమూర్తి, నగరదోన గోపాల్, కౌకుంట్ల ఎర్రిస్వామి, డీలర్ రమేష్, తిమ్మప్ప, బ్యాళ్ల ఈశ్వరయ్య, శరత్, బూదగవి బాలరాజు, టీడీపీ నాయకులు ఎం.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ్ పోస్టర్లు విడుదల...

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:


పోస్టర్లు విడుదల చేస్తున్న ఆర్డీఓ సిబ్బంది.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన పోషణ్ పక్వాడ్ పోస్టర్లను కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు మంగళవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. స్థానిక సిడిపిఓ ప్రసన్నలక్ష్మి నేతృత్వంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు పోషణ ప్రాధాన్యత గురించి వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకురావడం కోసం మరియు 1000గోల్డన్‌డే గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా, తీసుకునే ఆహారం లో పౌష్టికాహారం ప్రాధాన్యత, ప్రస్తుత జీవన శైలిలో పౌష్టికాహార ప్రాధాన్యత పై ఈ నెల 8 నుంచి 22వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ప్రతి అంగన్వాడీ కేంద్రంలలో నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్ర, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ, ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్రర్ పేరును మెడికల్ కళాశాలకు నామకరణం చేయండి

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:


ఫెర్రర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

అనంత ముద్దు బిడ్డ డాక్టర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతిని పురస్కరించుకొని ఫెర్రర్ పేరును మెడికల్ కళాశాలకు నామకరణం చేయాలని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్‌చౌదరి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ రూరల్ డెవలమ్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలో ముఖ్యంగా కళ్యాణదుర్గంను దత్తత తీసుకుని ప్రజలోన్ల ఆరోగ్యం పట్ల, పరిసరాల పరిశుభ్రత, స్కూల్స్ నిర్మాణం, కళ్యాణదుర్గం, బత్తలపల్లిలో ఆసుపత్రులు నిర్మాణం, రైతులకు కరువు నివారణలో భాగంగా వ్యవసాయపొలాల్లో రాళ్ల ఎరుకొని, ప్రోగ్రాం ద్వారా రైతులకు కూలీ డబ్బులు ఇవ్వడం, చెక్ డ్యాంలు నిర్మాణం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం అవకాశాలు, డ్రైవింగ్ స్కూల్స్ ఇలా మహిళలకు పొదుపు సంఘాలు ఎన్నో సామాజిక చైతన్య కార్యక్రమాలు ఫాదర్ ఫెర్రర్ చేశాడని, స్పెయిన్ దేశస్తుడు అయినా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసి గౌరవడాక్టరేట్ పొందారన్నారు. అనంతపురంలో ఏర్పాటు అయినా మెడికల్ కళాశాలకు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేరు నామరణం చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫెర్రర్‌ని గూర్చి బాగా తెలుసు కాబట్టి ఆయన పేరును నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలి.

### సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు

కణేకల్లు, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోసారి సామాన్య ప్రజలపై గ్యాస్ ధరలను ఏకంగా రూ.50పెంచడానికి సీపీఎం పార్టీ తీనరవంగా వ్యతిరేకిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ విధంగా భారాలపై భారాలు మోపుతూ సామాన్య ప్రజల నడ్డి విరచడం సరైనది కాదన్నారు. అసలు ఈ గ్యాస్ ధర పెంపు కేవలం కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే అని మండిపడ్డారు. గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్, డిజిల్ పై కూడా రెండు రూపాయలను పెంచుతూ ఆదాని, అంబాని లాంటి బడా కార్పొరేట్ల మోప్పు పొందెందుకు సామాన్య ప్రజలపై ఈ విధంగా బారాలు వేయటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా సామాన్య ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో సామాన్య ప్రజలపై బిజెపి ప్రభుత్వం మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆద్వర్యంలో ప్రజా ఉద్యమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాని తెలిపారు.

## మెట్టు గోవిందరెడ్డిని రథోత్సవానికి ఆహ్వానం.

కణేకల్లు, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:


మెట్టును ఆహ్వానిస్తున్న కమిటి సభ్యులు

మండల కేంద్రంలో ఈ నెల 13వ తేదీన శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ చిక్కనేశ్వరస్వామి రథోత్సవ కమిటి సభ్యులు రాయదుర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీచిక్కనేశ్వరస్వామి ఆలయ కమిటి అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, సభ్యులు బద్రీనాథ్, కృష్ణారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, మారెన్న, ముక్కన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో పడిపూజ మహోత్సవం.. అధ్యక్షులు నాగభూషణ సబ్రహ్మణ్యం.

కణేకల్లు, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నందు నేడు బుధవారం శ్రీ అయ్యప్పస్వామి వారికి పడిపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు తిమ్మాలాపురం నాగభూషణం మరియు కర్ణాటకము సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీ అయ్యప్పస్వామి మలధరణ వేసి ఈ నెల 16వ తేదీన విషు పూజకు పోయే స్వాములు తొమ్మిదవ తారీకు బుధవారం సాయంత్రం 6గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 18మెట్లకు పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే వివిధ అబిషేకాలు, పూజలు మంగళహారతులు నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమం 18మెట్లు పడిపూజ తీర్థ ప్రసాదం శక్తి ప్రసాదం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తాదులందరూ పడిపూజ మహోత్సవంలో పాల్గొనాలని తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలు బహుకరణ

### -అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జై భీమ్ యువజన సంఘం కార్యక్రమం

ఉరవకొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త


ఎంపీడీవో రవిప్రసాద్‌కు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు జై భీమ్ యువజన సంఘం మంగళవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలను బహుకరించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిను పురస్కరించకొని పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి అక్కడి అధికారులకు సంఘం బాధ్యులు చిత్రపటాలను అందజేయగా వారు కార్యాలయాల్లో వాటిని ఏర్పాటు చేశారు. దేశానికి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఆయన్ను స్మరించుకోవడం ప్రతి భారతతీయుడి విధి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, కార్యదర్శి ఎం.ఎం.రాజేష్, ఈసీ సభ్యులు బండారు మోహన్, సూర్యనారాయణ, బాలు, సునీల్, రాము, మని, అజిత్, దీపు, చేతు, తేజ, దిల్లు, కార్తీక్ లక్ష్మినారాయణ, హనుమేష్, సుధాకర్ పాల్గొన్నారు.


మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

బెలుగుప్ప, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



కలెక్టర్ వినోద్‌కుమార్ , ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

మండల కేంద్రంలో 9వ తేదిన ప్రజా సమస్యల వేదిక పరిష్కారం కోసం కన్యక పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తామని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు. ఈ సంరద్భంగా మండలంలో ఉన్న ప్రజలు, రైతులు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని అర్జీల రూపంలో కూడా పరిష్కరిస్తారని తెలిపారు. అందులో భాగంగా జిల్లా అధికారులు, మండలాధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బెలుగుప్ప మండలప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## తెలుగు ఉపాధ్యాయునికి సన్మానం


సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

బెలుగుప్ప, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలో వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు కొత్తపల్లి సురేష్‌కు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుదాకర్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాకు రచయితగా, కవులుగా, అధ్యక్షునిగా ఎన్నికైనందువల్ల ఉపాధ్యాయ బృందం సన్మానించారని తెలిపారు. అందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు రచయితగాను, కవులుగాను ప్రోత్సహించాలని తెలిపారు. పాఠశాలలో కూడా విద్యార్థులను కవులను గుర్తించాలని తెలిపారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆదిచైతన య్యం లాంటివి రచించడం వల్ల అందుకుగాను అనంతపురం జిల్లా వారు నన్ను అధ్యక్షునిగా ఏకగ్రీవం చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణదుర్గంకు ఆర్డీటి డైరెక్టర్ మాంచో ఫెర్రర్ రాక.

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలోని ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని నేడు ఆర్డీటి డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సందర్శించనున్నట్లు ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెర్రర్ 105వ జయంతి సందర్భంగా మాంచో ఫెర్రర్ కళ్యానదుర్గం విచ్చేసి ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ గురించి ప్రత్యేకంగా వాకబు చేశారన్నారు. ఆర్డీటి ఆసుపత్రిలో కార్యక్రమం ముగించుకొని ఇన్ఫినిటి ట్రస్ట్ కార్యాలయాన్ని సందర్శిస్తారని ఆర్డీటి కార్యాలయం నుండి ఫోన్ వచ్చినట్లు ఆయన తెలిపారు.

## కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఎప్పటిదాకా నిరీక్ష?"

### కానిస్టేబుల్ నోటిఫికేషన్ త్వరగా పూర్తిచేయాలని ప్రజా సమస్యల కార్యక్రమంలో మంత్రికి వినతిపత్రం అందజేత

విడపనకల్లు , ఏప్రిల్ 08 ప్రభాతవార్త

2022లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇప్పటికీ పూర్తికాని దశలోనే ఉండిపోవడంతో, స్థానిక నిరుద్యోగులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసి తమ ఆకాంక్షను తెలియజేశారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ (ప్రజా గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమంలో వారు ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. గత ప్రభుత్వం 2022లో కానిస్టేబుల్ నోటిఫికేషన్ జారీ చేసి, కేవలం ప్రాథమిక రాత పరీక్షను మాత్రమే నిర్వహించింది. ఆ తర్వాత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రావడంతో, నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించి ఉద్యోగ ప్రకటనలను పూర్తిగా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. దీనివల్ల వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తూ నిరాశలో మునిగిపోయారని వారు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కానిస్టేబుల్ నోటిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ దిశగా గత డిసెంబర్‌జనవరి మాసాల్లో దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించినట్లు నిరుద్యోగులు గుర్తు చేశారు. అయితే, ఇప్పటివరకు ప్రధాన రాత పరీక్ష తేదీలను ప్రకటించకపోవడంతో, ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నియామక ప్రక్రియ ఆలస్యం వల్ల దాదాపు 50,000 కుటుంబాల జీవితం ప్రభావితమవుతుందని నిరుద్యోగులు పేర్కొన్నారు. "మేము చదివాం, శ్రమించాం, అర్హతను సాధించాం... కానీ ఉద్యోగం మాత్రం కష్టమే!" అని అభ్యర్థులు ఆవేదనతో పేర్కొన్నారు. "ఈ విషయాన్ని రాబోయే మంత్రివర్గ సమావేశంలో లేవనెత్తి, మా సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నాము," అని విన్నవించుకొన్నారు. ఈ సమస్య పరిష్కరించడం ద్వారా సుమారు 50 వేల కుటుంబాలను ఆదుకున్నట్లు అవుతుందని నిరుద్యోగ యువకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, నిరుద్యోగుల విజ్ఞప్తిని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంబంధిత అంశాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చకు తీసుకెళ్లుతాం," అని హామీ ఇచ్చినట్లు సమాచారం. గత డిసెంబర్ – జనవరిలో దేహధారుఢ్య పరీక్షలు నిర్వహించబడినప్పటికీ, ప్రధాన రాత పరీక్ష తేదీ ఇంకా ప్రకటించకపోవడంతో నిరుద్యోగుల్లో మళ్లీ అనిశ్చితి మొదలైంది. నిజమైన అభివృద్ధి అంటే వాగ్దానాలకు రూపకల్పన చేయడం, ఉద్యోగ నోటిఫికేషన్‌లను పూర్తిచేయడం ద్వారా యువత ఆశలకు అర్థం ఇవ్వడం. ఆ అవకాశాన్ని ఈసారి ప్రభుత్వం అందుకుంటుందా? అనే ప్రశ్నకు సమాధానం కోసం వేలాది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.

## జొన్నలు కొనుగోలు చేయని జిల్లా యంత్రాంగం తీరుపై ప్రతిఘటన



డి.సి.కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న ఏఐకేకేఎంఎస్ కార్యకర్తలు

**బళ్లారి, ఏప్రిల్08, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఆదేశం ఉన్నా, బళ్లారి జిల్లా యంత్రాంగం జొన్నలు కొనుగోలు చేయకపోవడం ఖండిస్తూ ఏఐకేకేఎంఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో నగరంలో నూతన పాలనాభవనం వద్ద జిల్లా ఆహారశాఖ కార్యాలయం వద్ద ప్రతిఘటన చేపట్టి, డిప్యూటీ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంలో రైతుసంఘం జిల్లాధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు రైతుల నుంచి రబీ సీజన్‌లో పండించిన జొన్నలు కొనుగోలు చేయక జిల్లా యంత్రాంగం రైతులకు వ్యతిరేకంగా నడుచుకుంటుందని, ఇది రైతుల్లో ఆక్రోశం కలిగిస్తున్నదని, జిల్లా రైతులు ఈసారి అధికస్థాయిలో జొన్నలు పండించారని, ఖరీఫ్, రబీ సీజన్‌లో కొనుగోలు ప్రక్రియ సరైన సమయానికి జరపకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, పదేపదే జీపీఎస్ లాగిన్ సమస్య, సర్వర్ సమస్య, ఇతర లోపాలు కారణం చూపి జొన్నల కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని, జిల్లా యంత్రాంగం రైతుల పట్ల అలక్ష్యం చేయడ తగదని తెలిపిన ఆయన, తక్షణమే మేల్కొని కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గురల్లి రాజా, ఓబులేష్, కుబేర్, బాబు, శివరాజ్, గాదిలింగప్ప, బాణప్ప, మరిమల్ల హొసగేరి తదితరులు పాల్గొన్నారు.

